రాగం: బహుదారి

తాళం: ఆది

సకలశాంతికరము సర్వేశ నీపైభక్తి సర్వేశ
ప్రకటమై మాకునబ్బె బ్రతికించు నిదియే సర్వేశ

1. మనసులో పాపబుద్ధి మరియెంత దలచిన
నిను దలచినంతనే నీరౌను
కనుగొన్న పాపములు కడలేనివైనాను
ఘనుడ నిన్ను జూచితే కడకు దొలగును

2. చేతనంటి పాతకాలు సేవగానే చేసినాను
ఆతల నీకు మ్రొక్కితే అన్నియు బాయు
ఘాతల చెవులవినగా నంటిన పాపము
నీతితో నీకథవింటే నిమిషాన బాయును

3. కాయమున జేసేటి కర్మపు పాపములెల్ల
కాయపు నీముద్రలచే గ్రక్కున వీడు
ఏయెడ వేంకటేశ ఏఏపాతకమైనా
ఆయమైన నీశరణాగతిచే నణగు